Regd No H NL 10 | ఏడ్నిపట 111 పైసలు | శుక్రవారం 14-11-75

స్టీలు బీరువాలు, స్టీలు ఫర్నిచరు
అల్యూమినియం ఫర్నిచరు
సరిక్రొత్త డిజైనులలో,
ముచ్చటైన మూడురంగులలో
లభించును
ఏజె. ఎంటర్ ప్రైజస్
ఫోన్ : 1058
8, ఏ. సి. బిల్డింగ్సు - నెల్లూరు,

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడు గారు
సంపుటి 47 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 46

చూడండి
గుణవంతుడు
విజయమహల్
నెల్లూరు

# బంజరు భూములు : బోగస్ పట్టాలు!

## 250 మంది నెల్లూరీయులు మోసపోయారు-
## 60 వేల రూపాయలు ధారబోసుకున్నారు!

సిఫారసుకూడా చేయించుకొని, డబ్బు చెల్లించుకున్నారు. పట్టాలు చేతికి తెచ్చుకున్నారు. ఈ విధంగా మోసపోయిన వారిలో జనప అంగళ్ళవాళ్ళు, బంగారు అంగళ్ళవాళ్ళు వున్నారు. వీరిలో ఎక్కువ మంది వైశ్యులున్నట్లుంది.

—తరువాత 8 పేజీలో

పెద్ద మోసం; మహా మోసం; గుండెలు తీసిన మోసం!

ఎక్కడో నెల్లూరుకు దూరాన వున్న బంజరు భూములకని, నెల్లూరు పట్టణంలో పొరపాటుపడని వైశ్య వ్యాపారులు తదితరులు దాదాపు 250 మంది వద్ద, బోగస్ పట్టాలిచ్చి, ఒక్కో పట్టాకు రూ 250 ల వంతున గుంజిన బరితెగించిన మోసం ఇది!

ఒక్కో పట్టా 5 ఎకరాల భూమికి సంబంధించినది; గూడూరు తాసిల్దారు

### మా విలేఖరి


చేవ్రాలు, తాలూకాఫీసుముద్ర, గుమాస్తాల సంతకాలు కాగితాలన్నీ సరిగ్గానే వున్న పట్టా ఫారాలిచ్చి, అప్లికేషన్ తీసుకోవడం, రూ 250లు స్వీకరించడం, మూడునాలుగు రోజుల్లో 'డి' ఫారం తెచ్చివ్వడం, ఆ ఫారం అసలు పట్టాగానే కనపడడం-దీంతో నమ్మకం ఏర్పడి, నాకు నాకు అంటూ ఎగబడ్డారు; ఏదో పిడి కొట్టబోయి నట్టు పరుగులెత్తారు; ఆలసించిన ఆశాభంగం అన్నట్టు త్రొక్కిడిపడ్డారు; గొర్రె దాటుగా ప్రవర్తించారు-లక్షణంగా టోపీ పెట్టించుకున్నారు-స్థూలంగా ఇదీ కథ!

ఈ విధంగా ఎంత మంది మోసపోయింది, ఇంకా ఖచ్చితంగా తెలియడంలేదుగాని; అలాంటివారు ఒక్క నెల్లూరులోనే 250, 300 మంది వుంటారని ఊహిస్తున్నారు. అంటే నవ నాగరికులు, అన్నీ తెలిసిన వ్యాపారస్థులు అయిన నెల్లూరీయులు అమాయకంగా 60, 70 వేలు ధారబోసుకున్నారన్న మాట! ఒక్క నెల్లూరులోనే కాకుండా గూడూరు వగైరా ప్రదేశాలకు సంబంధించినవారుకూడా కొందరు మోసపోయినట్లు చెప్తున్నారు. మొత్తానికి కనివిని ఎరుగని దగా ఇది!

గూడూరు తాలూకాదిబ్బలలో వ్యవసాయానుకూలమైన 1500 ఎకరాల అటవీ ప్రదేశం పంపకానికి సిద్ధంగా వున్నదని; సర్వేవగైరా ఖర్చులకింద రూ 250 లు యిస్తే ఒక్కొకరికి ఐదేసి ఎకరాలవంతున పట్టా తెచ్చిస్తామని-బిట్రగుంట కరణం అని, అన్నం బాబ రెవెన్యూ ఆఫీసరు అయిన గూడలి తిరుపాస్వామి, మన్నేటి శంకరయ్య, నరసమ్మ అనేవాళ్ళు సంతపేటలో తమకుండ యున్న పలుకుబడితో చెప్పారట. బాకటేంగా వుంది ఒక సంస్థ వుంది స్పెషల్ బస్ వేసుకొని, ఈ ముగ్గురిని వెంటపెట్టుకొని హుటాహుటిని దిబ్బలకు పోయి ఆ భూమి చూసి వచ్చారట. ఆశ కలిగింది; నమ్మకం కుదిరింది. మర్నాడు అప్లికేషను, రూ 250 ల ముడుపు ఒక్కొకరు ఒకటిక చెల్లించుకున్నారు. వారంరోజులలో తిరుపాస్వామి గూడూరు తాసిల్దారు సంతకంతో వున్న 'డి' ఫారాలు తెచ్చి 'దరఖాస్తుదారులకి' యిచ్చాడు. దాంతో గ్రుడ్డి నమ్మకం ఏర్పడింది. ఇక ఎగబడ్డారు-అలస్యమైతే ఛాన్సు పోతుందేమోనని తిరుపాస్వామి కార్యదక్షత తెలిసినవారిచేత

ఉచితము! Prestige త్వరపడండి!

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ కొన్నవారికి
రూ 30-00 విలువగలిగిన






ఫ్రైయింగ్ పాన్
ఉచితముగా యివ్వబడును.

7.5 లీటర్లు ........ రూ 270 - 00
10 లీటర్లు ........ రూ 300 - 00
(పన్ను తో సహా)

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి ఫోన్ - 1212 నెల్లూరు.

PYRITES, PHOSPHATES & CHEMICALS LTD.,
(A Government of India Undertaking)

అధికోత్పత్తిద్వారా సౌభాగ్యంకొరకు
"ముస్సోరిఫాస్" ను ప్రవేశ పెడుతున్నాము



ఆమ్లగుణము కలిగిన భూములలో వరి జొన్న, గోధుమ, చెరకు, అపరాలు, అరటి ఉద్యానవన కృషికులకు వరప్రసాదిని

★ ఆమ్లగుణం కలిగిన భూములకు తక్కువ ఖరీదులో లభించే ఉత్తమ ఎరువు ముస్సోరిఫాస్

★ భూమిలో భాస్వరము, సున్నమును వృద్ధిచేయు ఎరువు ముస్సోరిఫాస్.


★ శేషగుణం పైరుకుకూడా ఉపయోగపడు ఎరువు ముస్సోరిఫాస్.

★ అదనపు వ్యయంలేకుండా మెగ్నీషియం, మాంగనీస్, ఇనుము, రాగి లను సరఫరాచేసే ఎరువు ముస్సోరిఫాస్.

★ సిట్రేట్ సొల్యుబుల్ రూపంలో భాస్వరం గణనీయంగా వున్న ఎరువు ముస్సోరిఫాస్

ఉపయోగించుట :

ముస్సోరిఫాస్ ను నత్రజని, పొటాష్‌తో కలిపి దుక్కిలో వేయాలి. ముస్సోరిఫాస్ ను మొదటి సాలులోనో, లేక రెండవసాలులోనో చల్లి భూమిలో కలిసిపోవునట్లు చేయుడం లాభదాయకం.




వ్యవసాయోత్పత్తులలో వినూత్నాధ్యాయాన్ని
ప్రారంభిస్తున్నది 'ముస్సోరిఫాస్'!
— వ్యాపార సాంకేతిక విచారణకై —
పైరైట్స్, ఫాస్ఫేట్స్, అండ్
కెమికల్స్ లిమిటెడ్
1-AB న్యూ కాంట్ రోడ్, డెహరాడూన్, 248001 (ఉత్తరప్రదేశ్)
టెలెక్స్ : 059-216 టెలిఫోన్ : 6229 గ్రామ్స్ : రాక్‌ఫాస్.

రిజిస్టర్డ్ ఆఫీసు : డెహ్రి ఆన్-సోన్, రోటాస్ 821307 (బీహార్)
గ్రామ్స్ : పైర్క్. టెలిఫోన్ : DLM 458.

SWAINAD-403.



ఆంధ్రప్రదేశ్ దినోత్సవంలో జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల మామూలు కవి సన్మానం: ఎడమనుండి వరుసగా– బి. వి. శేర్మా, గోపాలకృష్ణారెడ్డి, బడి గురవారెడ్డి, దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య, పొలూరి హనుమజ్జానకీరామశర్మ, బి. విశ్వనాథం, డి. రామ బి. గారెడ్డి, కలెక్టరు అర్జునరావు, మోనా, మంత్రి ఆనం వెంకటరెడ్డి, కె. లక్ష్మీప్రసాద్, కొలకల సావిత్రీదేవి, నాగ వైరవ కోటేశ్వరరావు, డాక్టర్ పి. జయప్రద, వరపూరు కోదండరామరెడ్డి, డి. ఆర్. ఓ. రామచంద్ర, శివారెడ్డి, ఆనం చక్రపాణిరెడ్డి, ఎం. పి. కామాక్షయ్య, చివరగా జిల్లా పౌరసంబంధశాఖాధికారి పెంచలయ్య.

# పంచాయతీ పాతికేళ్ల పండుగలు దడబడలుగా జరుగుతున్నాయి!

ఎడాతెరిపిలేకుండా వర్షం దంచి కురుస్తున్నా, తలకాయ బయటపెట్టడానికికూడా వీల్లేనట్లు వాతావరణం గందరగోళంగా వుండినా, నవంబరు 1 తేదీ ఆం. ప్ర. రాష్ట్రావతరణ, పంచాయితీ రాజ్య రజతోత్సవాది ప్రభుత్వసంబరాలుమాత్రం శంచనుగా, సజావుగా జరిగిపోయాయి. సదరు విశేషాలులేని వార్తలు అవధరించండి–

## విశేషాలులేని వార్తలు

బొల్లో మా దు దో ట్ల మూడుచోట్లు మూడింటికి పెత్తనం సమాచారశాఖదే అయినా ఈ విశేం ద్రీకరణెందుకో? ఉదయం కో. సెం బ్యాంకులో 'పట్టా'భిషేకం – అంటే పరా మామూలు పట్టాల పంపక కార్యక్రమమన్నమాట. బి. వి. ఎల్. శేర్మాగారు అధ్యక్షించిన సభలో మంత్రి ఆనం వెంకటరెడ్డి 214 మంది హరిజన గిరిజనాదులకు ఇళ్ళస్థలాల పట్టాలు పందేరం చేశారు. మేగోరె ఒక మంచి సూచన చేశారు– ప్రభుత్వ భూములకు పట్టాలు పొందినవారినుండి ఐదేళ్ళదాకా శిస్తులు, కరెంటు చార్జీలు వసూలు చేయవద్దన్నారు. కరెంటు చార్జీల మినహాయింపు దరదరకాల సమస్యలకు దారితీయవచ్చునేమో కానీ, శిస్తులు లేకుండా చేయడం సమంజసమే!

పార్లమెంటు సభ్యుడు డి. కామాక్షయ్య 127 మంది ఒద్దెవోలు సొసైటీవారికి కో. సెం. బ్యాంకు తరఫున రూ. 41 వేల రుణాలు పంచిపెట్టారు. కలెక్టరు శ్రీ సి. అర్జునరావు, డి. ఆర్. ఓ. శ్రీ ఆర్. రామచంద్ర రావు, సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు ఆనం భక్తవత్సలరెడ్డి ఉపన్యసించారు.

సాయంకాలం టౌనుహాల్లో పంచాయతీ పాతికేళ్ళ పండుగ. ఆమెరె ప్రారంభకుడు, మేగోరె అధ్యక్షుడు. ఈరజతోత్సవాల్లో బలహీనవర్గాలవారికి ఇళ్ళస్థలాలకు 6 వేల భూములకు 4 వేల పట్టాలిస్తారని వెంకటరెడ్డి అన్నారు.

కలెక్టరు అర్జునరావు, డి. ఆర్. ఓ. రామచంద్ర, ఎం. పి. కామాక్షయ్య, భక్తవత్సలరెడ్డి తదితరులు ప్రసంగించారు. తెలుగువ మహాసభల సినిమా 'తెలుగు తల్లి'ని ప్రదర్శించారు సభానంతరం.

తర్వాత రంగస్థలం మీద వరుసగా కవులను తీసుకొచ్చి, శాలువాలు కప్పి, పూలదండలు గుడ్డల్లో మనంగా సన్మానించారు– మంత్రిగారి చేతులమీదుగా!

. . .

ఇక సమితుల సంబరానికి వస్తే ముందొకమాట– ఇరవైసూత్రాల ప్రచారం, పట్టాల పంపకాలు, బలహీనవర్గాలకు అప్పులివ్వడం వగైరా రొటీన్ కార్యక్రమాలు ఈ ఉత్సవాల్లో ప్రతిచోటా యథావిధిగా జరిగిపోయాయి. కాబట్టి ఆ 'బోరు'ను మినహాయించి, ఇతర సంగతులేమైనావుంటే ముచ్చటించుకొందాం.

–కొరకు 7 వ పేజీలో

# గంగవరం గిరిజనులకు ఇండ్లస్థలాల దానం– ముగ్గురు రైతుల ఔదార్యం

గిరిజనుల ఇండ్లస్థలాలకై శ్రీ వేనన రామచంద్రరావు ఒక ఎకరా; గూడూరు మాధవరావు, రామకృష్ణప్రసాద్‌గారలు ఒక ఎకరా ప్రభుత్వం ద్వారా యిచ్చారట. గ్రామంలో 100 గిరిజన కుటుంబాలున్నాయని, వారికి రెండు ఎకరాలు చాలవని, గ్రామంలోని తక్కిన పెద్దరైతులుకూడా రామచంద్రరావుప్రభృతులవలెనే భూదానం చేయాలని గిరిజన సంఘ కార్యకర్తలు యల్లంపల్లి మల్లికార్జునరావు, గిడి కన్నయ్యగారలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రామచంద్రరావు–మాధవరావు–రామకృష్ణప్రసాద్‌గారల ఔదార్యం ప్రశంసనీయమైనది; గిరిజనుల విజ్ఞప్తి సముచితమైనది.

## వావిళ్ల రైతుల లబోదిబో!

చెరువులోన్ని సాగుబడిదార్ల ఆక్రమణలు గతవారం విన్నాం. చెరువుక్రింది రైతుల లబోదిబో వినండి–

గతవారం 'జమీన్‌రైతు' వార్త దిగ్భ్రమ కలిగించింది. మేము అధికార్లకు చాలా చెప్పి, హరిజనులకు యిబ్బంది కల్గించ చూస్తున్నామనేది సర్వాబద్ధం. అనుమతి లేకుండా సాగుచేస్తున్న వీరిలో హరిజనులు నూటికి ఒక్కరైనా వున్నారో లేదో మరి. 100 మంది హరిజనులకు ఆగారికే సట్టాలిచ్చి, సాగుచేసుకొంటున్నారు. మాతో వారికిగాని, వాతో మాకుగాని యిబ్బందేలేదు. అనుమతి లేకుండా సాగుచేస్తున్నవారే చెరువు ఆయకట్టుదార్లమైన మాకు క్రిందకు చుక్కనీరు రానివ్వకుండా నష్టపెడుతున్నారు. చెరువుకట్టను తెగగొడుతున్నారు. అక్టోబరు 9 తేది రాత్రి 9 గంటలప్పుడు పికాసీలతో దౌర్జన్యంచేస్తూ పది కట్ట తెగ

## జిల్లావార్తలు

గొట్టారు. పి. డబ్ల్యు. డి. అధికార్లకు చెప్పి, రైతులు స్వయంప్రయాసతో 10 తేది కట్ట పోసుకొన్నారు. కాని 11 తేది పోలీస్ సమక్షంలోనే మళ్ళీ కట్ట తెగకొట్టారు. తర్వాత నవంబరు 1, 2 తేదులలో కూడా తెగకొట్టారు. ఈ విధంగా ప్రతిసంవత్సరం జరుగుతూనేవుంది. ఇందులో న్యాయాన్యాయాలు పాఠకులే నిర్ణయించాలి– అంటున్నారు రైతులు.

ఈ సందర్భంలో 25 మంది చెరువు సాగుబడిదార్లను అరెస్టు చేశారని, వారు బెయిల్‌మీద విడుదలైన తర్వాతకూడా చెరువుకట్ట తెగగొట్టడం జరిగిందని

—కొరకు 7 పేజీలో

Read **G D R** Review

The Monthly colourful Magazine from the GERMAN DEMOCRATIC REPUBLIC. If you place an order for a two or three year subscription between October 1,1975 and February 29,1976 you will receive a Free coloured wall calendar for 1976-77. In addition, all 3 Years subscribers will receive a pocket Diary in the last year of their subscription.

1 Year. Rs. 10. 2 Years: Rs 16, 3 Years: Rs 20

SUBSCRIBE TO-DAY by giving your full address with PIN CODE (essential) and send the money by M. O. to:

Nehru Cultural Centre
(Indo-GDR Friendship Society)
14/41, Achari Street – NELLORE 524001 (A. P.)

Or pay in person and get a receipt at:

Vas Agencies
Trunk Road — Nellore.

## కొండల్లో కోనల్లో నడుస్తున్న నాగరికత

చిరకాలంగా అలవాటుపడిపోయిన పద్ధతుల్ని మార్చుకోడానికి మనిషి అంతగా యిష్టపడడు.

అద్దెయింట్లోంచి స్వంత యింట్లోకి మారుతున్నా మనసు సన్నగా మూల్గడానికి కారణం అదే.

అడవుల్లో ఒకవిధమైన జీవితానికి గిరిజనులు అలవాటుపడిపోయారు. మైదానవాసుల్తో సమానంగా, నాగరికులుగా వారిని మార్చాలంటే అనుకున్నంత తేలిక కాదు.

ప్రభుత్వానికి యిదొక సవాలు. ఈ సవాలును ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వీకరించింది. గిరిజన సంక్షేమానికై అనేక పథకాల్ని ప్రారంభించింది.

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో 24 గిరిజనాభివృద్ధి బ్లాకులున్నాయి. వ్యవసాయపనులు చేపట్టడానికి గిరిజనులకు సహాయం అందజేయబడుతుంది.

గిరిజన విద్యార్థుల నిమిత్తం రాష్ట్రంలో 255 ఆశ్రమ పాఠశాలలున్నాయి. ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల, షెడ్యూలు జాతుల సహకార గృహనిర్మాణ సమాఖ్య రాష్ట్రంలో నిర్మించిన మొత్తం 55,046 యిళ్ళలోనూ గిరిజనులకు పంపిణీ అయిన యిళ్ళు 5,916 వున్నాయి.

ఇప్పుడిప్పుడు గిరిజనులు కొండలూ కోనలూ దాటి నాగరిక జీవితంలో అడుగు పెడుతున్నారు.

సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.

DIPR No. 18/75-76.

